# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 86 గుంటూరు, శనివారం 06- 12 - 2025 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## సత్తెనపల్లి పట్టణం 2వ వార్డు నందు ముఖ్య నాయకులతో మరియు సచివాలయ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన

## సత్తెనపల్లి శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు





**సత్తెనపల్లి నియోజకవర్గం** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం నర కాలంలోనే ఇరవై మూడు లక్షల రూపాయలతో వార్డులో అభివృద్ధి పనులు చేసాము వార్డులో ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకు వస్తే త్వరితగతిన పరిష్కరిస్తామని తెలియజేసిన శాసనసభ్యులు కన్నా గారు


కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలి

కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను నాయకులు ప్రతి ఇంటికి వివరించాలని తెలియజేశారు

ప్రతి వార్డు ను అభివృద్ధి పథంలో ముందు ఉంచేలా పని చేయాలని సూచించిన కన్నా గారు .ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేసే విషయంలో పారదర్శకతతో అధికారులు పని చేయాలన్న శాసన సభ్యులు కన్నా గారు . ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## ఏపీలో వారందరికీ పావలా వడ్డీకే రుణాలు,,,,



విద్యా వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్ వినూత్న మార్పులు తీసుకువస్తోంది. అందులో భాగంగానే విద్యార్థులకు అత్యాధునిక విద్యను అందించడానికి కృషి చేస్తున్నామన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు. రాష్ట్రవ్యాప్తంగా పేరెంట్ టీచర్స్ మీటింగ్స్‌ను శుక్రవారం (డిసెంబర్ 5) నిర్వహించగా.. మన్యం జిల్లా బామినిలో జరిగిన కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉన్నతవిద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు శుభవార్త చెప్పారు. విదేశీ విద్య కోసం 'కలలకు రెక్కలు' అనే పథకం రూపొందించినట్లు తెలిపారు. ఈ స్కీమ్ ద్వారా పావలా (25 పైసల) వడ్డీతో రుణాలు అందిస్తామని చెప్పారు. సీఎం ప్రకటనపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కాగా, చదువులో వెనుకబడిన పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టామని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడానికి 'షైనింగ్ స్టార్స్' ప్రోగ్రాం ప్రవేశపెట్టామని చెప్పారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చదివారని చెప్పిన చంద్రబాబు.. రాష్ట్రంలోని విద్యార్థులను కూడా అదే స్థాయికి తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. ఏపీ విద్యశాఖలో నూతన ఒరవడి సృష్టిస్తానని లోకేశ్ అన్నారని.. అందుకే విద్యా శాఖ పగ్గాలు తీసుకున్నారని చెప్పారు. దానికి తాను లోక్‌శ్‌ను ఆశీర్వదించానని చెప్పారు.

ఉపాధ్యాయులకు విదేశాల్లో ట్రైనింగ్..

విద్యార్థులకు అత్యాధునిక విద్యను అందించడానికి తమ ప్రభుత్వ కృషి చేస్తోందన్న చంద్రబాబు.. ఆ దిశగా ఉపాధ్యాయుల్లో నైపుణ్యాలు పెంపొందించడానికి విదేశాల్లో శిక్షణ ఇప్పిస్తున్నామని తెలిపారు. వారి ద్వారా దశల వారిగా రాష్ట్రంలో ఉన్న టీచర్లందరికీ.. ప్రపంచ స్థాయి విద్యపై శిక్షణ ఇస్తామని వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయులను అనేక విధాలుగా వేధింపులకు గురి చేశారని సీఎం చంద్రబాబు ఆరోపించారు. కానీ ఉపాధ్యాయులను గౌరవించడమే కూటమి ప్రభుత్వం ప్రథమ కర్తవ్యమని చెప్పారు. విద్యా వ్యవస్థపై స్పష్టమైన విధానంతో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని సీఎం చంద్రబాబు చెప్పారు. వికసిత్ భారత్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ముందుకెళ్తోందని.. రాష్ట్రంలో తాము స్వర్ణాంధ్ర తీసుకువస్తామని ప్రకటించారు. భవిష్యత్‌లో పిల్లలు ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి.. ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరుతారని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి.. జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో వినూత్నమైన మార్పులు చేశారని అభినందించారు. ముస్తాబు కార్యక్రమాన్ని ఆయన తీసుకువచ్చారని చంద్రబాబు కొనియాడారు. కాగా, రాష్ట్రంలో విద్యార్థులు సృజనాత్మకతతో ముందుకువెళ్తున్నారని.. అలాంటి వారి కోసం 2026 జనవరిలో స్టూడెంట్ ఇన్నోవేషన్ సమ్మిట్ నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు.

## వెంకటేశ్వర్లుకు నివాళులర్పించిన న్యాయవాది జొన్నలగడ్డ



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** గుంటూరు జిల్లా పెదకాకాని మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన మెడిద వెంకటేశ్వర్లు (వెంకీ 27) రోడ్డు ప్రమాదంలో అకాల మృతి. ఈ సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం



వెంకీ భౌతిక కాయానికి నివాళులర్పించి ర్యాలీలో పాల్గొన్న లోక్ జనశక్తి పార్టీ(రామ్ విలాస్ )పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్. ఆయన వెంట మహంకాళి వెంకట్రావ్, కోటేశ్వరరావు, మోహిద్దీన్, ప్రసాద్, భాస్కర్ రావు తదితరులున్నారు.

## చంద్రబాబుతో తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భేటీ



తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ సాయంత్రం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2025'కు హాజరుకావాల్సిందిగా చంద్రబాబును ఆయన ఆహ్వానించారు. శుక్రవారం అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంపు

2 లో

## 11వ రోజు ప్రజల వద్దకు ఎమ్మెల్యే ప్రవీణ్



బెల్లంకొండ మండలం పాపాయపాలెంలో ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు " పర్యటనలో పాల్గొన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ స్వయంగా ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను పుష్కరించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే. అధికారులు సమన్వయంతో గ్రామ ప్రజల



సమస్యలను పరిష్కరించాలన్న ఎమ్మెల్యేలి గ్రామ ప్రజలకు ఎలాంటి సమస్య తలెత్తినా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామన్న ఎమ్మెల్యే.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమం కొనసాగుతుందన్న ఎమ్మెల్యే. కార్యక్రమంలో ఎమ్మార్వో , ఎండిఓ , మండల పార్టీ అధ్యక్షులు మరియు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతో తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భేటీ

కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది.డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్ వేదికగా ఈ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. ఈ సదస్సును ప్రపంచ ప్రఖ్యాత దావోస్ సదస్సు తరహాలో నిర్వహిస్తున్నామని చంద్రబాబుకు వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రపంచవ్యాప్తంగా పలు ప్రముఖ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాలకు చెందిన నిపుణులు హాజరవుతున్నారని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం తరఫున అధికారికంగా ఆహ్వానాన్ని అందించిన కోమటిరెడ్డి, సమ్మిట్ ప్రాధాన్యతను ముఖ్యమంత్రికి తెలియజేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల దుర్గి నందు మెగా పేరెంట్స్ మీటింగ్ సమావేశం.:



**క్రైమ్ కౌంటర్ న్యూస్ దుర్గి పులిమెల మాణిక్యం.**పల్నాడు జిల్లా,దుర్గి మండల కేంద్రంనందు మూడవ మెగా పేరెంట్ టీచర్ సమావేశం జరిగినది. ఈ కార్యక్రమం నందు మండల ఎంపీటీసీ సభ్యులు శ్రీ కటకం గోపాల రావు ముఖ్యఅతిధిగా హాసరయ్యారు.మరియు కాలేజీ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ శ్రీ ఆంజనేయులు అతిధి గా హాజరై సమావేశం లో ప్రసంగించారు.విద్యార్థుల తల్లిదండ్రులు అధ్యాపకులతో సమావేశమై విద్యార్థులు విద్యాభివృద్ధి పై చర్చించారు.కళాశాల ఫిజిక్స్ లెక్చరర్ శ్రీమతి వాహిని గారు కళాశాలలో అమలు అవుతున్న శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్య మిత్ర పథకం,సంకల్ప్ 2025 మరియు తల్లికి వందనం గురించి తల్లిదండ్రులకు వివరించారు.కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె.వేణు మాట్లాడుతూ కళాశాల పురోభివృద్ధి వివరించారు.

తదనంతరం ముఖ్య అతిథులు,తల్లిదండ్రులు, లెక్చరర్స్ మరియు విద్యార్థిని విద్యార్థి సహపక్తి భోజన కార్యక్రమం లో పాల్గొన్నారు.

ఇట్లు
కె .వేణు
ప్రిన్సిపాల్‌జి
ప్రభుత్వ జూనియర్ కళాశాల
దుర్గి.

## ఆడపిల్లలను బ్రతకనిద్దాం చదివిద్దాం ఎదగనిద్దాం





**క్రోసూరు.** ఆడపిల్లలను బ్రతకనిద్దాం చదివిద్దాం ఎదగనిద్దాం అని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర హానర్బుల్ చైర్మన్ “సేవారత్న” గార్లపాటి దాసు అన్నారు. శుక్రవారం క్రోసూరులో కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఎస్ ఓ(ప్రిన్సిపాల్) ఇందిరా ప్రియదర్శిని ఏర్పాటు చేసిన తల్లితండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం కార్యక్రమంలో గార్లపాటి దాసు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థిని విద్యను ఇష్టంతో చదవాలని విద్యా హక్కు చట్టం ద్వారా ప్రభుత్వాలు ఉచితంగా విద్యార్థినిలకు బట్టలు. పుస్తకాలు.బ్యాగ్. షూలు. మెనూ ప్రకారం మంచి భోజనం అందించడం జరుగుతుందన్నారు.చదువుతోపాటు ఆటల్లో కూడా రాణించలని అన్నారు. చదువుతోపాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని చట్టాలను కూడా తెలుసుకోవాలని గార్లపాటి దాసు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు అనూష అనిత సంగీత శేషలత మేరీ కుమారి రేఖ శ్రీలక్ష్మి విజయ మొదలగు వారు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల తో ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం.!!

**పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ డిసెంబర్ 5 రిపోర్టర్ సి. రాము :** పెద్దవడుగూరు మెయిన్ మండల పరిషత్ పాఠశాలలో తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం జరిపి మెగా పీటీఎం 3.0 నిర్వహించారు. ముందుగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మెగా పిటిఎం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు గౌసియా బేగం మాట్లాడుతూ నాలుగు గోడల తరగతి గదిలోని దేశ భవిష్యత్తు నిర్మించబడుతుందని విద్యార్థులు అందరూ చిన్ననాటి నుండి క్రమశిక్షణతో మెలగాలని ప్రతి ఒక్క విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని టెక్నాలజీని మన అభివృద్ధికి ఉపయోగించుకోవాలని తల్లిదండ్రులు అందరూ పిల్లల ప్రవర్తన ఎప్పటికప్పుడు కనిపెడుతూ ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల ప్రగతి గుర్తించి పరీక్షలలో మంచి మార్కులు సాధించిన వారికి బహుమతులను అందజేశారు. తల్లితండ్రులు కూడా తమ అభిప్రాయాన్ని తెలియజేసి కార్యక్రమం విజయవంతం అవడంలో సహకరించారు. మెగా పీటీఎంలో భాగంగా విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు రుచికరమైన విందు భోజనం



ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో ఉపాధ్యాయురాలు గౌసియా బేగం, ధనలక్ష్మి, ఉపాధ్యాయులు షేక్షావలి వెంకటరెడ్డి రామ్మోహన్, ఎస్ ఎం సి చైర్మన్ నాగార్జున, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంతో విద్యార్థుల సావాసం

- మైదానంలో పిచ్చిమొక్కలు తొలగించడంలో నిమగ్నం
-.విష కీటకాల బారిన పడితే ఎవరు బాధ్యులు.??



**పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ డిసెంబర్ 5 రిపోర్టర్ సి. రాము** తమ బిడ్డలు బాగా చదివి ప్రయోజకులు కావాలని ప్రతి తల్లిదండ్రులు ఆశ పడుతారు. అందులో భాగంగానే పిల్లలను పాఠశాలకు పంపుతారు. కాగా అందుకు విరుద్ధంగా ఇక్కడి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను పిచ్చిమొక్కలు, గడ్డి తొలగింపు పనిలో ఉంచడం చూసి ప్రజలు నివ్వెర పోతున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దవడుగూరు మండలంలోని క్రిష్టిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేళల్లో విద్యార్థులచే గడ్డిని తొలగించడం జరిగింది. గురువారం ఈ సంఘటన చోటుచేసుకోగా పలువురు తల్లిదండ్రులు ఉపాధ్యాయులను ప్రశ్నిస్తున్నారు. విద్యా బోధన కోసం విద్యార్థులను పంపిస్తే విద్యార్థులతో గడ్డి తొలగింపు చేయిస్తూ.. కూలీలుగా మార్చుతున్నారని తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గడ్డిలో పాములు, తేళ్లు లాంటి విష కాటకాలు ఉండే ప్రమాదం ఉన్న విద్యార్థులను నిర్లక్ష్యంగా వదిలిపెట్టడం ఏమిటని ప్రజలు అడుగుతున్నారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయుల తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఇంటర్, డిగ్రీ కళాశాల విద్యార్థులు అయితే ఇలాంటి సందర్భాలలో జాగ్రత్తగా వ్యవహరిస్తారు..ఉన్నత పాఠశాల విద్యార్థులు కేవలం 11ь15 సంవత్సరాల మధ్య వయసు కలవారే .వచ్చే ప్రమాదాన్ని ముందుగా గుర్తించే శక్తి వారికి ఉండదు.

## గత వైసిపి ప్రభుత్వపాలన విద్యావ్యవస్థను సర్వనాశనం చేసింది కొమ్మాలపాటి :

**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ కామెంట్స్‌కూటమి ప్రభుత్వ రాకతో ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు , ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ , విద్యా%ు% ఐటీ శాఖామంత్రివర్యులు నారా లోకేష్ ఆలోచనా విధానాంతో రాష్ట్రం అభివృద్ధి పదం వైపు పరిగెడుతుంది.విద్యా వ్యవస్థను కూడా ఆదాయ వనరుగా మార్చుకున్న ఘనత గత వైసిపి పాలకులకు దక్కుతుంది.కానీ కూటమి ప్రభుత్వం విద్యావ్యవస్థను పటిష్ట పరుస్తూ ... పిల్లల తల్లిదండ్రులను పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తుందన్నారు.పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల తల్లిదండ్రుల సూచనలు సలహాలతో వారి ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వం సహకారం అందిస్తుంది.కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను కూటమి ప్రభుత్వం కొనసాగిస్తుంది. కూటమి ప్రభుత్వం పాఠశాలవిద్యార్థులకు ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి... వారి తల్లిదండ్రులకు ఆర్థికంగా చేదోడు వాదోడుగా నిలుస్తుంది. విద్యా శాఖలో మంత్రి లోకేష్ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు.. మన రాష్ట్ర విద్యా వ్యవస్థను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారన్నారు..



## హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి.!!



**పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ డిసెంబర్ 5 రాము రిపోర్టర్,** పెద్దవడుగూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే జె.సి.అస్మిత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్ కు దాదాపు 1.86 కోట్లు ఖర్చు అయినట్లు తెలియజేశారు. ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన నూతన మెరుగైన సేవలు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో చిన్నవడుగూరు దివాకర్ రెడ్డి, మండల కన్వీనర్ నాగేష్ రెడ్డి, గంగరాజు, కాసేపల్లి కేశవరెడ్డి,బాలిరెడ్డి, కొండూరు కేశవరెడ్డి,అరికటిక స్టేట్ కన్వీనర్ చైర్మన్ హరికృష్ణరావు,దిమ్మగుడి సర్పంచ్ రామచంద్రారెడ్డి, దిమ్మగుడి డిస్ట్రిబ్యూటరీ రాజారెడ్డి,గుత్తి అనంతపురం ప్రసాద్,చిన్న గోవిందు, శివ, ఆవులంపల్లి శివ, జెడ్ శ్రీనివాసులు రెడ్డి,మల్లికార్జున రెడ్డి,సీనియర్ భాష,బాలరాజు, పెద్దవడుగూరు టౌన్ ప్రెసిడెంట్ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడురామచంద్రారెడ్డి, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు బెల్లంకొండ న్యూస్ :** బెల్లంకొండ మండలం పాపాయపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ లో పాల్గొన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాఠశాలలోని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో మాట్లాడి వారికి అందిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నా ఎమ్మెల్యే.

కూటమి ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను విద్యార్థులకు వివరించిన ఎమ్మెల్యే.

తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల బాధ్యతాయుతంగా ఉండాలని సూచించిన ఎమ్మెల్యే.

విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్న ఎమ్మెల్యే.

కార్యక్రమంలో ఎండిఓ , మండల పార్టీ అధ్యక్షులు మరియు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల దుర్మరణం పై కొమ్మాలపాటి దిగ్భ్రాంతి



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** పల్నాడు జిల్లా, నాదెండ్ల మండలం గణపవరం వద్ద జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ శుక్రవారం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కారు కంటైనర్ ఢీకొన్న ఘటనలో ఐదుగురు విద్యార్థులు మరణించడం అత్యంత బాధాకరమని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన మరో విద్యార్థి కార్తీక్ త్వరగా కోలుకోవాలని కొమ్మాలపాటి ఆకాంక్షించారు .

## పేరెంట్స్ టీచర్స్ మీటింగ్లో నలజాల మన్యం





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** ఎంపీపీ,ఎస్ స్కూల్ మరియు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్, కస్తూర్బా స్కూల్ లో విద్యాశాఖ మరియు ఐటి శాఖ మాత్యులు నారా లోకేష్ ఆదేశాల ప్రకారం బడివైపు మన అడుగు తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశ కార్యక్రమంలో తెదేపా కోసూరు మండల, గ్రామ పెద్దలు పాల్గొని విద్యార్థులకు తల్లిదండ్రులకు కూటమి ప్రభుత్వం అందించే వసతులు గురించి అదేవిధంగా విద్యార్థులకు చదువు, భవిష్యత్తు తలరాత మారాలన్న అత్యున్న స్థాయిలో ఉండాలన్న దానికి ఒకటే అది చదువు అని విద్యార్థులకి దిశా నిర్దేశం చేసి సత్ప్రవర్తముతో అందరూ మెరగాలని అని చెప్పారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కాండ్రుకాశయ్య మన్యం శ్రీనివాసరావు , నల్లజాల కోటేశ్వరరావు , వెంకటరామిరెడ్డి దామచర్ల కాశీ బండారు మైసూర్ చిలకా రవి పార్టీ...

### పాపాయిపాలెం గ్రామంలో ప్రజల వద్దకు ప్రవీణ్ అన్న( 100 రోజులు 100 గ్రామాలు )11వరోజు కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్




**(క్రైమ్ కౌంటర్ )(నాయక్) (బెల్లంకొండ)** గ్రామస్తులు వినతులు తీసుకొని వెల్లువెత్తారు. అర్జీలు తీసుకువచ్చిన మహిళలు వృద్ధులను శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. అర్జీలను పరిశీలించి వెంట ఉన్న అధికారులతో వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామ సభకు వచ్చిన ప్రతి సమస్య పరిష్కారం అవ్వాలని అధికారులకు సూచించారు. దీర్ఘకాలికంగా పరిష్కారం అవ్వకుండా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు.

## 75 తాళ్లూరు హైస్కూల్లో విజయవంతంగా ముగిసిన మెగా పిటిఎం 3.0



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం 75త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 3.0 విజయవంతంగా ముగిసింది. తొలుత తల్లిదండ్రులను పాఠశాలోకి సాధారణంగా స్వాగతించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు తల్లిదండ్రులకు అందజేసి వివిధ రంగాలలో వారి ప్రగతిని వివరించారు. తర్వాత అందరూ కలిసి వివిధ అంశాల మీద చర్చ జరిపారు. ఈ సమావేశానికి

ముఖ్య అతిథిగా పెదకూరపాడు ఎంపీడీవో సాయి లీలా పాల్గొని దేశ అభివృద్ధిలో విద్య కీలకమైన పాత్ర పోషిస్తుందని,నాణ్యమైన మరియు గుణాత్మకమైన విద్యను ప్రభుత్వ పాఠశాలలు అందిస్తున్నాయని అన్నారు.

ప్రధానోపాధ్యాయులు

ఎ.శ్రీనివాస రెడ్డి పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధిని,వివిధ అంశాలను వివరించారు. హిందీ టీచర్ టి.మాధవి పాఠశాల ప్రగతి నివేదికను వివరించారు.



ఈ సమావేశంలో కొంత మంది తల్లిదండ్రులు,పూర్వ విద్యార్థుల మాట్లాడారు. వివిధ రంగాలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను విపరీతంగా ఆకర్షించాయి. పాఠశాలలో ఏర్పాటుచేసిన ఎగ్జిబిట్స్ ను తల్లిదండ్రులు ఆసక్తిగా తిలకించారు. మధ్యాహ్న భోజనం తర్వాత ఈ కార్యక్రమం ముగిసింది. పాఠశాలను మరియు తరగతి గదులను సుందరీకరణ చేసి ఈ మీటింగ్ ను పండగ వాతావరణంలో జరిపడం విశేషం. ఈ కార్యక్రమంలో ఎంఈఓ టి.సత్యనారాయణ,గ్రామ సర్పంచ్ బి.నరసయ్య, ఎస్ఎంసి చైర్మన్ జీవి.హనుమంత రావు, కమిటీ మెంబర్లు, హెచ్.ఎం ఎ.శ్రీనివాస రెడ్డి,సిఆర్పీ వి.శివ,పూర్వ విద్యార్థులు, దాతలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలు కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ఉండాలి నందిగం



**: క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ :** పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదేశానుసారం అచ్చంపేట జిల్లా పరిషత్ హై స్కూల్ కోనూరు జిల్లా పరిషత్ మరియు యు పి స్కూల్ అచ్చంపేట జూనియర్ కాలేజ్ జిల్లా పరిషత్ స్కూల్ అంబేద్కర్ గురుకుల పాఠశాల కస్తూరిబా పాఠశాల ఎంపీ యూపీ స్కూల్ లో తల్లిదండ్రుల ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రతినిధులు మండల పార్టీ అధ్యక్షులు



నందిగం ఆశీర్వాదం ఏఎంసి వైస్ చైర్మన్ రాయుడు సాంబశివుడు టౌన్ పార్టీ అధ్యక్షులు సందె పోగు గాంధీ మండల నాయకులు పాటిబండ్ల బాపిరాజు వెనగండ్ల కోటయ్య పసుపులేటి పాపిరెడ్డి తిరువాయి పాటీ ఆంజనేయులు కొమ్మవరపు దిబ్బయ్య వేమవరపు లక్ష్మయ్య దుడ్డుల సాంబశివరావు మంద క్రీస్తూ తదితరులు పాల్గొన్నారు,

## గోకవరంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి... ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

### విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆలోచనలతో విద్యాశాఖలో నూతన సంస్కరణలు

### గోకవరం మెగా పేరెంట్స్ డే లో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**గోకవరం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి** గోకవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారా ఉన్నత విద్య అందించడమే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విజన్ అని ఎమ్మెల్యే జ్యోతుల అన్నారు. ప్రపంచంతో పోటీపడే విధంగా నూతన టెక్నాలజీని విద్యార్థులకు మంత్రి లోకేష్ అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. విద్యార్థులు జీవితాలు బాగుండాలంటే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా కొన్ని త్యాగాలు చేయక తప్పదన్నారు.రాష్ట్రంలో నూతనంగా డిగ్రీ కళాశాలలు మంజూరు అయినట్లయితే మంత్రి నారా లోకేష్ తో మాట్లాడి మొదటగా గోకవరంనకు డిగ్రీ కళాశాల తీసుకొస్తానని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ అడపా భరత్ కుమార్ ,రాష్ట్ర



టిడిపి కార్యదర్శి టిడిపి కార్యదర్శి ఎస్ వి ఎస్ అప్పలరాజు, సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉంగరాల రాము, సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు, మండల కన్వీనర్ పిల్లా అర్జున సారధి, క్లస్టర్ ఇంచార్జ్ కన్న బాబు , బిజెపి మండల అధ్యక్షులు ఇనుకోటి బాపన్న దొర,రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి, నియోజవర్గ స్థాయి కూటమి నాయకులు, విద్యార్థి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

## అజరామరమైన సేవలను అందించిన గాయకులు ఘంటసాల




**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** ఘంటసాల కళా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు శిఖా శాంసన్ స్వర్గీయ పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు తెలుగు సినిమా సంగీతానికి అజరామారమైన సేవలను అందించిన గాయకులు ఘంటసాల అని, ఆయన గాత్రము ఉన్న మాధుర్యం, భావవ్యక్తీకరణ స్వర్గీయ ఘంటసాలను అపూర్వ గాయకుడిగా నిలబెట్టాయని ఘంటసాల కళా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు శిఖా శాంసన్ అన్నారు స్వర్గీయ ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి సందర్భంగా పలనాడు జిల్లా క్రోసూరు మండలం క్రోసూరు అమరావతి బస్టాండ్ ప్రయాణికుల ప్రాంగణం నందు ఆ



మహనీయుని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఘంటసాల సంగీత దర్శకుడుగా కూడా అనేక చిత్రాలకు పని చేశారన్నారు స్వర్గీయ నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరావు వంటి ప్రముఖ నటుల చిత్రాలకు స్వర్గీయ ఘంటసాల స్వరం ప్రత్యేక ఆకర్షణగా నిలిచేది అని పేర్కొన్నారు భగవద్గీత, పురాణాలు శ్లోకాలు, భక్తి గీతాలు, జానపద గీతాలు, దేశభక్తి పాటలు అన్నింటికీ స్వర్గీయ ఘంటసాల స్వరం అద్భుతంగా సరిపోయేది అన్నారు ఘంటసాల ను గాన గంధర్వుడు అని ప్రజలు ముద్దుగా పిలుస్తారు అని అన్నారు ఘంటసాల పాటలు తెలుగు సంస్కృతిలో విడదీయరాని భాగం అయిపోయాయి ఆయన స్వరము నేటికీ క్రొత్త తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉంది అని పేర్కొన్నారు భావానుభూతి, శృతి, లయ అన్నింటిని సమపాళ్లలో కలిపిన గాన మూర్తులు స్వర్గీయ ఘంటసాల వెంకటేశ్వరరావుని శాంసన్ కీర్తించారు. ఈ కార్యక్రమంలో షేక్ మస్తాన్ పోతుగంటి శ్రీనివాసరావు షేక్ జానీ భాష హాసన్ కె.నాగరాజ్, ఆంజనేయులు, గనుపల్లి రాజశేఖర్, లక్ష్మయ్య, నందిగామ దాసు , షేక్ జములా తదితరులు పాల్గొన్నారు

# పేరెంట్స్ టీచర్స్ మీటింగ్లో పాల్గొన్న ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం : తాడికొండ అంబేద్కర్ గురుకుల (సోషల్ వెల్ఫేర్,రెసిడెన్షియల్) పాఠశాలలో జరిగిన,మెగా పేరెంట్%డ%టీచర్స్ ఎంపీటీ మీటింగ్ లో పాల్గొన్న గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ , ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చిందని, దేశంలోనే ఎక్కడా లేని విధంగా రాష్ట్ర చరిత్రలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, దాతలను ఒకే వేదికపై కలిపే లిపాఠశాల పండుగ మెగా టీచర్స్ మీటింగ్ (మెగా పేటీఎం 3.%బా%) అని, ఇది ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తుందని అన్నారు. ప్రతీ శనివారం నైతిక విలువలు బోధన, ఆటపాటలతో పిల్లల మానసిక వికాసానికి తోడ్పాటు అందిస్తూ "నో బ్యాగ్ డే" రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థ బలోపేతమే తెదేపా కుటమి ప్రభుత్వ లక్ష్యం మద్దిరాల గంగాధర్





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పీటీమ్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు మరియు మానవ వనరుల విద్య ఐటీ ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ఆదేశానుసారం పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ సూచనలతో గారపాడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పిటిఎం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మద్దిరాల గంగాధర్ పెనుముచ్చు రామారావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా...

ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ మాట్లాడుతూ

వ్యక్తి జీవితాన్ని ప్రభావితం చేసి ఉన్నతంగా తీర్చిదిద్దగల వ్యక్తులు ఇద్దరినీ... వారిలో మొదటిది జన్మనిచ్చిన తల్లిదండ్రులైతే రెండవది విద్యాబుద్ధులు నేర్పించే ఉపాధ్యాయులని అన్నారు.

రెండు చేతులు కలిస్తేనే శబ్దం వస్తుందని... అదే విధంగా ఒక వ్యక్తి పరిపూర్ణ వ్యక్తిత్వంతో ఉన్నతంగా ఎదగాలంటే తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు.ఒక వ్యక్తికి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు రెండు కళ్ళ లాంటివారని... దీనిని బలంగా విశ్వసిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను నిర్వహిస్తోందని అన్నారు.

విద్యార్థుల ప్రగతి అభివృద్ధిని ఈ సమావేశాల ద్వారా నేరుగా తల్లిదండ్రులకు తెలిపే అవకాశం ఉందని, విద్యార్థుల ప్రగతికి ఉపయుక్తంగా నిలిచే సూచనలను సైతం తల్లిదండ్రులు అందించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు.

సత్తెనపల్లి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పెనుముచ్చు రామారావు మాట్లాడుతూలి.. ఈ పేరెంట్, టీచర్ మీటింగ్ లో తల్లిదండ్రులను కూడా భాగం చేయడం స్వయంగా పాల్గొనడం వలన తమ చిన్నారులు విద్యాపరంగా సామాజికంగా ఏ స్థాయిలో ఉన్నారు అనేది తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు.

విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించాలనే ఉన్నత ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు..

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, యువనాయకుడు నారా లోకేష్ పాఠశాల స్థాయి నుంచి విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా పనిచేస్తున్నారని... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకంలో ఇటువంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు శివ నాగేశ్వరరావు, విద్యా కమిటీ చైర్మన్ గడ్డం రామారావు, వైస్ చైర్మన్ పుష్ప , నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మక్కెనసాగర్ , గ్రామ సర్పంచ్ మేడా రమణ, పొదిలి కోటేశ్వరరావు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లి టౌన్ బేతేలు విక్టరీ చర్చిలో సెమి గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు- బిషప్ జయ ప్రకాష్






క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ వారు నిర్వహించిన. పల్నాడు జిల్లా సత్తనపల్లి టౌన్ బేతేలు విక్టరీ చర్చ్ లో. ( రైల్ గేటు దగ్గర). ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్. బిషప్:డా! జయ ప్రకాష్ గంజికుంట ( పిడుగురాళ్ల ) వారి అధ్యక్షతలో.ఏ. పి.యు. పి. యఫ్. పల్నాడు జిల్లా ట్రెజరర్. బిషప్. అకుల. సువర్ణ రాజు. అండ్.ఏ. పి. యు. పి. యఫ్ సత్తనపల్లి టౌన్ ప్రెసిడెంట్. బిషప్ : కంతేటి రమేష్ వారి నేతృత్యంలో.ఏ. పి. యు. పి. యఫ్. పల్నాడుజిల్లా డైరెక్టర్. రెవ : కునాల మోజెస్.అండ్.ఏ. పి. యు. పి. యఫ్. పల్నాడు జిల్లా రీజనల్ కో-ఆర్డినేటర్.రెవ: యర్రమల ప్రేమ సాగర్ వారి ఆధ్వర్యంలో. ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్. ఏ. పి.పల్నాడుజిల్లా వ్యాప్తముగా. సేవకుల ఐక్య గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనముగా దేవునికి మహిమ కరముగా జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రసంగికులు అభిషేక్త దైవజనులు :రెవ. రామారావు మిషనరీ ( కోదాడ) క్రిస్మస్. ను ఉద్దేశించి. దైవాత్మతో ప్రసంగించారు. మరియు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా.ఏ. పి. యు. పి. యఫ్. స్టేట్ జనరల్ సెక్రెటరీ. రెవ:జి. ప్రకాష్. మరియు.ఏ. పి. యు. పి. యఫ్ పల్నాడు జిల్లా హానర్ బుల్ అడ్వైజర్.రెవ : బత్తుల ఆంద్రోస్.ఏ. పి. యు. పి. యఫ్. పల్నాడు జిల్లా వైస్ ప్రెసిడెంట్. రెవ : అమర్తపూడి యెహెూషువ.వీరు. క్రిస్మస్ గ్రీటింగ్స్ తెలియజేసి. సేవకుల నందరినీ క్రిస్మస్ఆరాధనలో నడిపించారు. అలాగే. దైవజనులు.( సత్తనపల్లి ) బి.ఎస్.రావు.అండ్. దైవజనులు :( సత్తనపల్లి) భాస్కరరావు. మరనాత. వీరు. పాల్గొన్న వారందరి కొరకు. ప్రభుత్వాల కొరకు. పాలకుల కొరకు.అధికారుల కొరకు. ఫెలోషిపులు కొరకు. సంఘముల కొరకు. క్రిస్మస్ దీవెనలు ఆశీర్వాదాలు అందరికీ కలగాలని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో. ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్. ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్. బిషప్ :డా! జయప్రకాష్. గంజికుంట. పాల్గొన్న. సేవకులు ను ఉద్దేశించి మాట్లాడుతూ. ఈ ఫెలోషిప్.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని క్రైస్తవులు పాస్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను.గూర్చి. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాస్టర్స్ కు రావలసిన గౌరవ వేతనం క్రిస్మస్ కు ముందుగానే విడుదల కొరకు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి. పాటుపడతామన్నాడు. అందరూ కలిసి క్రిస్మస్ కేక్ ను కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. పాల్గొన్న వారందరికీ ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఏ. పి. యు. పి. యఫ్. కమిటీ వారి ఆధ్వర్యంలో పాల్గొన్న దైవ సేవకులకు సేవకురాళ్లకు. క్రిస్మస్ బహుమతి అందజేశారు. జిల్లా వ్యాప్తంగా దైవ సేవకులు. సేవకురాళ్లు.విస్తృతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం దేవుని నామానికి మహిమ కరముగా జరిగింది.

# విశాఖపట్నంలో 18వ ఆల్ ఇండియా మహాసభలు జయప్రదం చేయాలి





క్రైమ్ కౌంటర్ ప్రతినిధి::కె రాఘవ డిసెంబర్ 05,2025 నారాయణపురం మండలంలో కార్మికులతో కలిసి మాట్లాడడం జరిగింది ప్రాంతీయ కార్యదర్శి నాగలాపురం నాగరాజు మాట్లాడుతూ కోట్లాదిమంది కార్మికులపై ప్రభావం చూపుతున్న అతిపెద్ద కార్మిక సంఘం నిబంధనత కలిగిన లక్షలాదిమంది కార్యకర్తలు వేలాది సంఖ్యలో కమిటీలు ఉన్న క్రమశిక్షణ కలిగిన కార్మిక సంఘం సిఐటియు సంఘమని ముఠా కార్మికులు పంచాయతీ కార్మికులు మున్సిపల్ కార్మికులు చేనేత కార్మికులు అన్ని రకాల కార్మికులు కూడా విశాఖపట్నంలో జరిగే మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న కార్మికులునారాయణవనం మండలం కార్యదర్శి ముని శంకర్ అశోకు ముని వేలు రమేష్ హరి లక్ష్మి అముద.పుష్ప తదితరులు పాల్గొన్నారు

# సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధి కి ప్రజా దర్బార్ ఓ వారధి.

## పిచ్చాటూరు ప్రజాదర్బాల్లో పాల్గొన్న టీడీపీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి




క్రైమ్ కౌంటర్ ప్రతినిధి::కె రాఘవప్రజా సమస్యలపై ప్రతి శుక్రవారం ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ప్రజాదర్బార్ కార్యక్రమం సత్యవేడు నియోజకవర్గం టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో పిచ్చాటూరు లో జరిగింది. ప్రజా సమస్యలపై నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. పింఛన్లు, రేషన్ కార్డు, హౌసింగ్, రెవిన్యూ సమస్యలపై సుమారు 200 అర్జీలు వచ్చాయి. అనారోగ్య కారణంతో తన సమస్యను తెలియజేసుకోవడానికి ఆటోలో వచ్చిన ఒక వ్యక్తి దగ్గరికి కూరపాటి శంకర్ రెడ్డి స్వయంగా వెళ్లి అర్జీ తీసుకొని సమస్యను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ప్రజా దర్బార్ లో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.... కూరపాటి శంకర్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యలపైహౌహౌనిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమం వలన సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధికి ఒక వారిది లాగ ఉపయోగపడుతుందని,మారుమూల గ్రామపంచాయతీల నుండి మండల హెడ్ క్వార్టర్లలో ఉండే సమస్యలు ఈ ప్రజా దర్బార్ ద్వారాహౌహౌహౌహౌప్రభుత్వం దృష్టికి వెళ్లడం వలన సమస్యల పరిష్కారం ద్వారా నియోజకవర్గాల అభివృద్ధికి దోహదపడుతుందని అలాగే సత్యవేడు నియోజకవర్గంలో ప్రతి శుక్రవారం ప్రజాదర్బాల్లోహౌహౌసమస్యలపై వస్తున్న అర్జీలను పరిశీలించి స్థానికంగా ఉన్న టిడిపి పార్టీ నాయకులు ద్వారా సంబంధిత అధికారుల సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని సత్యవేడు నియోజకవర్గ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులతో పాటు, స్థానిక పిచ్చాటూరు మండల టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at D.No: 465, Le Out No 2, Dodleru road, YSR Jagananna Colony, Krosuru, Guntur, Andhra Pradesh - 522410. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com